జీతంలో మార్పును అవగాహన చేసుకోలేము. అందుచేత అనంతరావు వాళ్లకి ప్రత్యేకంగా గుణపాఠాలు చెపుతూ వుంటాడు. అతను ఇప్పటిలో ఎవ్వరికి కొత్త వస్త్రాలు కొనదలచుకోలేదు. చూసినవెల్లా కొనకూడదని ఒక కొత్త వ్రతం పెట్టుకొన్నాడు. వెనకటి రోజుల్లో చాకళ్లు ఇప్పుడు చాలవరకు తగ్గిపోయేరు. పని భారంవల్ల వంటలక్కని విడిచి పెట్టడానికి లేదు.

అతను మునపటికంటె శారీరక పరిశ్రమ చెయ్యవలసి వచ్చేది. ఒళ్లు కదలకుండా మోటారు కారులో పోయే మనిషి, ఇప్పుడు బస్సులమీద రిక్షాలలోను, నడకమీద వెళ్లవలసి వస్తూంది. ఇది మొదటిలో కొంత పట్టిచ్చింది. కాని క్రమంగా అలవాటయింది. అంతేకాదు ఈ పరిశ్రమవల్ల తన శరీరం మునపటికంటే దిట్టపడి, తేలిక అవుతూన్నట్టుగా గ్రహించి లోలోపల సంతోషిస్తున్నాడు.

జీవితంలో ఎగుడుదిగుడులవల్ల ఏమైనా ప్రయోజనముందా అని అనంతరావు దీర్ఘంగా తలపోశాడు. వెయ్యికి అరవెయ్యికి ఉండే తేడా బాలుడైనా గ్రహించగలడు. కాని పైపై చూపులకు అందని అంశాలు బోలెడున్నాయి. "జీతం వృద్ధి అయినకొద్దీ ప్రకృతి జీవనానికి క్రమంగా దూరమయిపోయి మనం సృష్టించుకొన్న కృతక లోకాన్నే అసలు లోకమని పొరబడుతున్నాము. ఆర్థిక దశలో మార్పువల్ల నిజమైన సౌఖ్యమిచ్చే సహజ జీవితానికి సన్నిహిత మవుతున్నాం" అని అతను అభిప్రాయపడ్డాడు.

స్కెచ్

# పత్రికలు చదవేస్తే ...

వేములపల్లి శేషగిరిరావు

సాయంత్రం గోళీ లాడివచ్చి పెద్ద నేరంచేసినవానిలా తడబడుతూ యింట్లో ప్రవేశిస్తున్నాడు గోపి.

"ఇటురారా! గోపీ!" అని కోపజ్వాలలు వెదజల్లుతూ హుంకరించాడు, తండ్రి రంగనాథం యీజీచైర్‌లో కూర్చుండి పుస్తకం చదువుతూ.

మెల్లగాపోయి తండ్రిముందు నిల్చాడు గోపి.

"ఇక వార్తాపత్రికలు చదివావంటే చంపేస్తా"నని శాసించాడు రంగనాథం.

గోపి ముఖంలో ఆశ్చర్యం. సంతోష రేఖలు ఆవరించినయ్. అతని పెదవులపై చిరునవ్వు తాండవించింది.

ఇది అంతా వింటూనే వుంది ప్రక్క గదిలో తలదువ్వుకొంటున్న మహాలక్ష్మి. మహాలక్ష్మి రంగనాథం ధర్మపత్ని. భర్త ముఖంలోని కోపరేఖలు, కుమారుని పెదవులపైని చిరునవ్వు, భర్తగారి నవీన శాసనం మహాలక్ష్మి మనస్సును కలవరపెట్టినయ్. నవీన శాసనానికి కారణం ఆమె యెంత ఆలోచించినా అంతు చిక్కలేదు.

రంగనాథం మా వూరి హైస్కూల్లో సెకండరీ గ్రేడు టీచరు. రంగనాథానికి పత్రికల పిచ్చి అధికం. సంపాదించే 70 రూపాయిల నెల జీతంలో 15 రూపాయలు పత్రికలకే ఖర్చు పెడుతూంటాడు. బాల్యావస్థనుండి పత్రికలు చదివితే పెద్ద రాజకీయవేత్త లవుతారని అతని నమ్మకం. అందుచేతనే నిత్యం బలవంతాన గోపిచే పత్రికలు చదివిస్తూ వుండేవాడు. ఇది గోపికి చాల కష్టమనిపించేది. తండ్రిమీద కోపంవచ్చేది. మనస్సులో తండ్రిని పరిపరి విధాల దూషించేవాడు. అదంతా తన శ్రేయస్సుకోసమేనని తర్జుమారం గ్రాహ్యయేలు కేమి తెలుసు? అప్పుడప్పుడు రంగనాథం పత్రికలలోని విషయాలను గురించి గోపిని టెస్టుచేస్తూ వుండేవాడు. ఒకనాడు "ఆంధ్రప్రభలోని మెయిన్ హెడ్డింగ్ యేమిటి"ని ప్రశ్నించేసరికి "లక్స్ టాయిలెట్ సోప్ అద్భుతమైన సౌందర్య సహాయిని" అని వెంటనే కుండ బ్రద్దలు కొట్టినట్లు సమాధానం చెప్పాడు గోపి. రంగనాథానికి ఒళ్లు మండింది. అట్లుకాడ కాల్చి చేతులమీద వాతలు పెట్టాడు. పత్రికా పఠనం మూలాన యిన్ని కష్టా లనుభవించే గోపికి యీ బాధ తొలగిపోతోందంటే సంతోష మెందు కుండదు? కాని రోజూ బలవంతాన పత్రికలు

చదివించే రంగనాథం నేడు చదవవద్దని శాసించ డంలోని అంతరార్థం గోపికి, మహాలక్ష్మికి కూడా తెలియలేదు.

*　　　*　　　*

ఒకనాడు టీచర్సురూమ్‌లో కూర్చొండి తాను విద్యార్థులకు బోధించవలసిన యింగ్లీషు పాఠాన్ని నెమరువేసుకొంటున్నాడు రంగనాథం. పోస్టు జవాను వచ్చి—

"మీకు పార్శిలు వచ్చిండ"న్నాడు.

"ఏమి పార్శిలు" అన్నాడు రంగనాథం తేరి పారజూచి

"చీర"

"ఎంత ఖరీదు?"

"35 రూపాయలు."

రంగనాథానికి తలతిరిగింది. జీతం యింకా పదిరోజులకుకాని రాదు. అయినా చీరకోరకు యెవరు వ్రాసారు? మహాలక్ష్మియే వ్రాసియుం డాలి. పదిరోజుల్రకితం చీర తెచ్చిపెట్టమని అడి గింది. వచ్చే నెలలో తెస్తాను. ఈ నెల డబ్బాయి పోయిందన్నాడు. సరేనంది. మరల యేమిటీపిచ్చి. చేసికొన్న భార్యయే మాట వినకపోతే యెలా? మహాలక్ష్మిమీద కోపంవచ్చేసింది. చీరను రిటరన్ చెయ్యమందామనుకొన్నాడు. కాని సోదరోపా ధ్యాయుడొకరు అప్పయిచ్చేసరికి తీసికొ న్నాడు. చివరకుచూస్తేఅదిపట్టినాసిరకం, దానితో రంగనాథం మరీ వుగ్రుడయ్యాడు. హోమ్‌వెల్ కొట్టగానే రెండంగల్లో యిల్లు చేరాడు. పని పాపను ఆడిస్తున్న మహాలక్ష్మి ముఖానకొట్టాడు చీరను. ఆమె కిదేమి అర్థంకాలేదు. ఆమె కళ్లు అశ్రువులతో నిండిపోయినయ్.

"చీరకు యిప్పుడేమి తొందర వచ్చింది?" అన్నాడు రంగనాథం.

"నేను యిప్పుడు తెమ్మన్నా నేమండీ" అంది మహాలక్ష్మి విచారంతో.

"నేను లేఖడమెందుకు? నీవే తెప్పించుకొన్నా వుగా పోస్టుద్వారా" అన్నాడు మంచంమీద కూర్చుంటూ.

"ఏమిటండీ?"

"ఏమిటా! నీవు చీరకోసం కోయంబత్తూరుకు వ్రాయలేదూ?"

"లేదండీ!"

"నీవు వ్రాయక నేను వ్రాయక ఎవరు వ్రాస్తారు? పైగా లేదని అబద్ధమా?"

"రంగనాథం నిప్పంటి మనిషి. భార్య అబద్ధ మాడుతోందని భావించాడు. అతను 35 రూపా యలకు లెక్క చేయడంలేదు. కాని అగ్నిసాక్షిగా వివాహమాడిన భార్య తనను లెక్క చేయకుండా చీర తెప్పించటం పైగా లేదని అబద్ధ మాడటం. ఇరువురి హృదయాల్లో ఆరని చిచ్చు పెట్టిందా చీర. ఇలా ముళ్లమీద అరటాకులా వుంది కాపురం.

మరొకనాటి సంగతి. 110 రూపాయల గడి యారం పార్సిలు వచ్చింది. దానిని తెప్పించే శాడు. దీనికంతకూ కారణం ఎవ్వరో రంగనాథా నికి అర్థం కావటంలేదు. చీర భార్య తెప్పించిం దనుకొన్నాడు. మరి నేటి యీ గడియారం. తన పేరుతో యెవ్వరైనా వ్రాస్తున్నారే మోనంటే యెందుకు వ్రాస్తారు. కుడితిలోబడ్డ యెలుకలా వుందతని మనోస్థితి.

గోపి పుస్తకాలు పట్టుకొని స్కూలుకు పరు గెత్తుతున్నాడు. అతని వెనుకనే స్కూలుకు బయలుదేరాడు రంగనాథం. గోపి పుస్తకంలో నుండి ఒక వ్రాసిన కార్డు పడింది.

మహాశయా! జీవిత రహస్యాలు పుస్తకం వెం టనే యీ క్రింది అడ్రసుకు పంపండి.

ఇట్లు,
రంగనాథం.

గోపి దస్తూరే. రంగనాథం ఒక్కసారి నిట్టూ ర్చాడు. ఇదివరకు జరిగిన ఘటనలకు గోపియే కారణమని తెలిసికొగల్గాడు దాని పర్యవసానమే పత్రికాపఠనస్వస్తి. మహాలక్ష్మి ఒక్కసారి గుర్తుకు వచ్చింది. చీరను గురించి నిందించిన సంఘటన అతన్ని వేదిస్తోంది. మహాలక్ష్మిని బ్రతిమాలుకొందా మనుకొన్నాడు. కాని పురుషత్వం ఆ పనికి ఒడి గట్టనీయలేదు. ఆనాడే జీతం వచ్చింది. బజారుకు పోయి బెంగుళూరు సిల్కుచీర కొని అప్యాయ తతో మహాలక్ష్మికిచ్చాడు.

భర్తకు తనమీద కల్గిన ప్రేమకు అబ్బాయి పత్రికాపఠన స్వస్తికి సంబంధం వుందని మహా లక్ష్మికి తెలుసు. కాని ఎలాటి సంబంధంవుందో యింతవరకు తెలియనేలేదు.